క్లుప్తంగా

బీడు భూముల్లో లక్ష మొక్కల పెంపకం



నాగేపల్లి సమీపంలో మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కుందుర్పి: మండల కుసుమగిరి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ (సీఎస్సీ), ఆదివాసీ వెల్ఫేర్ ఫౌండేషన్ పర్యవేక్షణలో బీడు భూముల్లో లక్ష పండ్ల మొక్కల పెంపకానికి శుక్రవారం శ్రీకారం చుట్టింది. మండలంలోని నాగేపల్లి సమీపంలో సంస్థ ప్రతినిధి నవీన్‌కుమార్ మొక్కల నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ ఎఫ్‌పీఓ నరసింహమూర్తి, డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి , బలదేవరెడ్డి, విజయ్‌కుమార్, సంజీవస్వామి, శివన్న తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన ఎంపీడీఓ



శెట్టూరు కేజీబీవీలో రికార్డులు పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరసింహమూర్తి

శెట్టూరు: మండల కేంద్రంలో కేజీబీవీని ఎంపీడీఓ నరసింహమూర్తి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు పట్టికను, బయోమెట్రిక్‌ను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. పాఠాలు సక్రమంగా బోధిస్తున్నారా? ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా? అని ఆరాతీశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ రఘురామరావు, ప్రిన్సిపాల్ లలిత, సర్పంచ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని తనిఖీ చేసిన ఎంపీడీఓ

వజ్రకరూరు: మండలంలోని తట్రకల్లు గ్రామంలోని కస్తురిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీడీఓ విజయలలిత శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ధనలక్ష్మి, ఈఓఆర్డీ సదాశివ తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ తనిఖీ

గుమ్మఘట్ట: మండల కేంద్రంలోని బీసీ బాలుర హాస్టల్‌ను అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి గంగాద్రి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో అందిస్తున్న భోజన వసతులపై ఆరా తీశారు. హాస్టల్‌లో 180 మంది విద్యార్థులు ఉన్నట్లు వార్డెన్ అరుణ తెలిపారు.

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి

కళ్యాణదుర్గం రూరల్: అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని అధికారులకు జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్‌ప్రసాద్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో స్థానిక పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నుంచి కలెక్టర్ వినోద్‌కుమార్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాణీసుస్మిత, మున్సిపాల్ కమిషనర్ నరసారెడ్డి, ఎంపీడీఓ సాలమాన్, సీడీపీఓ లక్ష్మీప్రసన్న, ఈఓఆర్డీ జాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు సురక్షితం

వజ్రకరూరు: ప్రభుత్వాస్పత్రిలో ప్రసవాలు సురక్షితమని వజ్రకరూరు వైద్యాధికారి తేజశ్విని తెలిపారు. శుక్రవారం మండలంలోని కమలపాడు గ్రామంలో గర్భిణులకు పోషకాహారం , ప్రభుత్వాస్పత్రిలో కాన్పులు అయ్యేలా ప్రసవ ప్రణాళిక తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుశీల, ఏఎన్ఎం భ్రమరాంబ, ఎంఎల్‌హెచ్‌పీ అనురాధ, ఆశాకార్యకర్తలు నాగమ్మ, మంగమ్మ, గౌతమి, 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి



'నేను బడికి పోతా' ర్యాలీలో మాట్లాడుతున్న ఎంఈఓ-2 హరికృష్ణ

బెళుగుప్ప: గ్రామాల్లో బడిఈడు పిల్లలందరినీ తప్పకుండా బడిలో చేర్పించాలని ఎంఈఓ-2 హరికృష్ణ, హెచ్ఎం వెంకటదుర్గా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో 'నేను బడికి పోతా' కార్యక్రమం సందర్భంగా గ్రామంలో విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ పిల్లలు ఉండాల్సింది పనిలో కాదు.. బడిలో తప్పకుండా చేర్పించాలని, అప్పుడే వారి భవిష్యత్తు బంగారు బాట అవుతుందన్నారు. ఈకార్యక్రమంలో పీడీ రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



రాయదుర్గంటౌన్ : కోర్టు ప్రాంగణంలో యోగా అభ్యాసనలో జడ్జి రమ్య, న్యాయవాదులు, సిబ్బంది



ఉరవకొండ : కోర్టులో యోగా కార్యక్రమంలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గా కళ్యాణి



రాయదుర్గం రూరల్: కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులు, విద్యార్థులతో యోగా చేయిస్తున్న యోగా సాధకురాలు పద్మావతి

యోగాతో ఆరోగ్యం,ఆనందం

రాయదుర్గంటౌన్:అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం యోగాభ్యాసనాలు చేశారు. కోర్టు ప్రాంగణంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ చైర్‌పర్సన్, జడ్జి రమ్య ఆధ్వర్యంలో జరిగిన యోగా డేకు బార్ అసోసియేషన్ న్యాయవాదులు, సిబ్బంది హాజరయ్యారు. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వ విద్యాలయంలో ఈ నెల 30 వరకు రోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు ఉచిత రాజయోగా శిక్షణ తరగతులు ఉంటాయని సంచాలకురాలు బీకే యోగేశ్వరి తెలిపారు.

రాయదుర్గం రూరల్: మండల కేంద్రంలోని 74 ఉడేగోళం పరిధిలో ఉన్న కళాశాలలోని ఇండోర్ స్టేడియంలో జాతీయ సేవా విభాగం, వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో శుక్ర వారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు లక్ష్మీనారాయణ, పరిషా, బాల నరసింహులు, కోదండరాములు, దేవదాసు, వెంకటేష్ ,పాలరాజ్, ఎస్‌సీసీ కోఆర్డినేటర్ కిరణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు నారాయణ, రామకృష్ణ, పీడీ ప్రశాంత్ పాల్గొన్నారు. మండలంలోని టి.వీరాపురం గ్రామ కొత్త చెరువులో శుక్రవారం ఏపీఓ దేవరాజ్ ఆధ్వర్యంలో ఉపాధి సిబ్బంది, కూలీలు యోగా నిర్వహించారు. కొంతానపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, కార్యకర్త సీ అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం యోగా దినోత్సవం నిర్వహించారు.

గుమ్మఘట్ట: మండలంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పీఈటీ చంద్రకళ విద్యార్థులతో యోగాసాలను చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హిమబిందు పాల్గొన్నారు.

బ్రహ్మసముద్రం : యోగాతో మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉండొచ్చని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్బాబ్, సూపర్‌వైజర్ రామలక్ష్మి, పార్మసిస్ట్ మహేష్, ల్యాబ్ టెక్నీషియన్ పవన్ పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక కేవీ జెడ్పీ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. హెచ్ఎం స్వర్ణలత, గ్రామ కార్యదర్శి శ్రీధర్ రావు, సర్పంచు మోనాలిసా, పీడీలు శ్రీని వాసులు, రాజేష్, ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

కంబదూరు: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డ్వామా ఏపీడీ రమేష్ నాయక్, తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం మల్లికార్జున తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా స్థానిక చెరువు కట్ట వద్ద ఉపాధి కూలీలతో కలిసి యోగా దినోత్సవం నిర్వహించారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఓ ఉస్మాన్ అలీ, ఉపాధ్యాయులు తిమ్మప్ప, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూడేరు: యోగా చేయడం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎన్‌సీసీ క్యాంప్ కమాండర్ కల్నల్ కులకర్ణ తెలిపారు. శుక్రవారం కూడేరు మండలంలోని బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న ఎన్‌సీసీ నగర్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఎన్‌సీసీ అధికారులు, క్యాడెట్లు ఘనంగా జరుపుకున్నారు. క్యాంప్ కమాండర్ కల్నల్ కులకర్ణ క్యాడెట్ల చేత యోగాసనాలు చేయించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు, అనంతపురం, కర్నూల్, నంద్యాల, పుట్టపర్తి జిల్లాలకు చెందిన ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

విడపనకల్లు: మండలంలోని కరకముక్కలలో ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు.

ఉరవకొండ: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఉరవకొండ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ దుర్గాకళ్యాణి తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కోర్టు ప్రాంగణంలో ప్రముఖ యోగా గురువు వెంకట్ ఆధ్వర్యంలో, ఆయూర్ సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ క్రీడా మైదానంలో యోగాసనాలు నిర్వహించారు. గురువులు వెంకట్, ఓబుళేసు, చంద్రశేఖర్, సునీత, సృజన, ఆయూర్ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

బెళుగుప్ప: స్థానిక కేజీబీవీలో అంతర్జాతీయ యోగా దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. తహసీల్దార్ హరినాథరావు, ఎంపీడీఓ సుబ్బరాజు, ఎంఈఓ-1 మల్లారెడ్డి, ఎస్ఓ నాగరత్న, హెచ్ఎం వెంకట దుర్గాప్రసాద్, పీడీలు రాజశేఖర్ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని శ్రీధరఘట్ట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఎస్ సతీష్‌బాబు, జీవశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీవర్ధన్ తెలిపారు. శుక్రవారం మండలంలోని శ్రీధరఘట్ట ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కూడేరు: కూడేరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగా ప్రాముఖ్యతపై వివరించారు. వైద్యాధికారి లక్ష్మీనారాయణ, సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు జయ, లోకేశ్వరి యోగాసనాలు ఎలా చేయాలో చూపించారు. కూడేరు హైస్కూల్‌లో మండల విద్యాధికారి-2 సాయి కృష్ణ, ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి ఆధ్వర్యంలో యోగా డే నిర్వహించారు.



బొమ్మనహాళ్ : శ్రీధరఘట్ట జెడ్పీహైస్కూల్‌లో యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



కంబదూరు చెరువు కట్ట వద్ద యోగా చేస్తున్న ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు



కూడేరు : యోగా చేస్తున్న క్యాంప్ కమాండర్ కల్నల్ కులకర్ణ



వజ్రకరూరులో యోగా చేస్తున్న దృశ్యం



తిమ్మాపురం హైస్కూల్‌లో యోగా చేస్తున్న విద్యార్థులు



బ్రహ్మసముద్రం: యోగాపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజేష్‌కుమార్



కళ్యాణదుర్గం రూరల్: యోగా దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం



కూడేరు: యోగా ప్రాముఖ్యతను వివరిస్తున్న వైద్యాధికారి లక్ష్మీనారాయణ



బెళుగుప్ప: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు



గుమ్మఘట్ట: ఎంజేపీ పాఠశాలలో విద్యార్థుల యోగాసనం



విడపనకల్లు: కరకముక్కల్లో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు,విద్యార్థులు

యోగాతో మానసిక ప్రశాంతత

కుందుర్పి: ప్రతి ఒక్కరూ యోగాసనాలను చేయాలని, మనిషి ఆరోగ్యంగా జీవించడానికి శారీరక దారుఢ్యం, మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని ఎంఈఓ తిప్పేస్వామి, సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఎస్‌కే లెనిన్‌బాబు తదితరులు తెలిపారు. శుక్రవారం యోగా దినోత్సవంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలతో పాటు ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే విలువల బడుల్లోనూ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం కిష్టప్ప, ఉపాధ్యాయులు బీసీ, తిమ్మప్ప రాధాస్వామి, కరస్పాండెంట్ రాజు పాల్గొన్నారు.



కుందుర్పి పాఠశాలలో యోగా దినోత్సవం

ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరం

రాయదుర్గం రూరల్: మండలంలోని రాయంపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణాధికారి, డీఎల్‌డీఏ డాక్టర్ టీవీ సుధాకర్ ఆధ్వర్యంలో పశువుల పరిరక్షణ కోసం ఉచిత గర్భకోశ చికిత్సా శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పశువుల చూడి నిర్ధారణ, ఎదకు వచ్చి కట్టకుండా నిలిచిపోయినవి, పూర్తిగా ఎదకు రాని 42 పశువులకు ఉచిత గర్భకోశ పరీక్షలు చేశారు. 35 పశువులకు నట్టల నివారణ మందును తాపారు. 10 పశువులకు సాధారణ వైద్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా రైతులకు పశువుల పోషణపై మెలకువలు తెలియజేశారు. కార్యక్రమంలో రాయదుర్గం పశు వైద్యులు సూర్యనారాయణ రెడ్డి, సహాయకులు రాజశేఖర్, రాఘవేంద్ర, రాజు, రూప, దయానంద, ఆజీమ్, తాహిర్, మంజుల, ప్రశాంత్ , మదహి, కళ్యాణి పాల్గొన్నారు.



పశువుల కృత్రిమ గర్భధారణపై పాడి రైతులకు అవగాహన కల్పిస్తున్న పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్

హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

కూడేరు: హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పీహెచ్‌సీ డాక్టర్ ఉన్నతి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లకు సూచించారు. శుక్రవారం కూడేరులోని పీహెచ్‌సీలో గర్భిణులకు క్లినిక్ డే నిర్వహించారు. డాక్టర్ ఉన్నతి గర్భిణులను పరీక్షించి, వైద్య సేవలందించారు. అవసరమైన వారికి మందులు అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రవీంద్ర, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ సీజ్

రాయదుర్గం రూరల్: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న రంగచేడుకు చెందిన ధనుంజయ అనే వ్యక్తి ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. మండలంలోని 74 ఉడేగోళం వద్దనున్న వైఎస్సార్ సర్కిల్ సమీపంలో వాహన తనిఖీలు చేస్తుండగా, ఇసుక ట్రాక్టర్ పట్టుబడినట్లు సీఐ తెలిపారు. గుమ్మఘట్ట మండలం భూపసముద్రం వద్దనున్న వేదావతి నది నుంచి పట్టణానికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా ట్రాక్టర్‌ను సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

2.50 క్వింటాళ్ల పచ్చిమిర్చి అమ్మకం

అనంతపురం అగ్రికల్చర్: స్థానిక రైతుబజార్‌లో ఏర్పాటు చేసిన కౌంటర్‌లో శుక్రవారం కిలో రూ.42 ప్రకారం పచ్చిమిరప అమ్మకాలు చేసినట్లు ఎస్టేట్ అధికారి ప్రతాప్, సూపర్‌వైజర్ లోకేష్ తెలిపారు. వైఎస్సార్ కడప జిల్లా పులివెందుల నుంచి తెప్పించిన 5 క్వింటాళ్లలో తొలిరోజు 2.50 క్వింటాళ్ల మిరపను విక్రయించినట్లు పేర్కొన్నారు. శనివారం కూడా మిరప కౌంటర్ పని చేస్తుందని తెలిపారు.

నేడు పుస్తకావిష్కరణ

అనంతపురం కల్చరల్: సీనియర్ రచయిత్రి డాక్టర్ ఎం.ప్రగతి రచించిన 'ప్రతి ఫెయిల్యూర్‌లో ఓ గెలిచే దారి' పుస్తకావిష్కరణ శనివారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఆర్ట్స్ కాలేజ్ డ్రామా హాలులో జరుగనుంది. ఈ కార్యక్రమానికి అనేక మంది విద్యావేత్తలు, సాహితీప్రియులు విచ్చేయనున్నారు.

యల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

కుందుర్పి: మండలంలోని నాగేపల్లిలో గ్రామ దేవత యల్లమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాగేపల్లి యల్లమ్మ ఆలయం, కొండ్లో మారెమ్మ ఆలయాల్లో గ్రామోత్సవం, కుంకుమార్చన, అంకురార్పణ తదితర కార్యక్రమాలు చేశారు.

వజ్రకరూరులో మోస్తరు వర్షం

వజ్రకరూరు: మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. ఇటీవల వర్షాలు కురుస్తుండటంతో అన్నదాతలు వ్యవసాయ పనులు చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేరుశనగ, కంది, ఆముదం పంటల సాగుకు ఆసక్తి చూపుతున్నారు.

భక్తిశ్రద్ధలతో సత్యదేవుడి వ్రతం



వ్రతం జరిపిస్తున్న స్వామీజీ

అనంతపురం కల్చరల్: జ్యేష్ఠ పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం రాత్రి శివకోటి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం కనుల పండువగా జరిగింది. సత్యదేవుని నామస్మరణతో ఆలయం మార్మోగింది. స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి వందలాది మంది భక్తులతో శివయ్య స్వామీజీ సామూహిక సత్యదేవుని వ్రతాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. ఐదు వ్రతకథలలో రమా సమేత సత్యనారాయణ స్వామి ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా కలియుగంలో సత్యదేవుడి వ్రతానికి మించినది లేదన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



పాల్తూరులో డ్రైడే పాటించాలని ప్రజలకు వివరిస్తున్న అధికారులు



ఉద్దేహాళ్‌లో సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



బ్రహ్మసముద్రం మండలం నాగిరెడ్డిపల్లిలో ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

విడపనకల్లు/బొమ్మనహాళ్/గుమ్మఘట్ట: సీజనల్ వ్యాధులపై ప్రతి ఒక్కరూ కూడా అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పాల్తూరు గ్రామంలో ఈఓఆర్డీ సత్యబాబు కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పాల్తూరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకర్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్ గ్రామంలో సీజనల్ వాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు శ్రీలక్ష్మీ, మల్లీశ్వరి, ఆరోగ్య కార్యకర్తలు గోవర్ధన, జైనాబీ, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట మండలంలోని కలుగోడు గ్రామంలో డ్రైడే సందర్భంగా ఎంపీడీఓ గౌరీదేవి, సర్పంచు కవిత, ఏఎన్ఎం రాజమ్మ, ఈఓఆర్డీ సురేశ్‌బాబు, సీహెచ్ఓ మురళీధర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ప్రణీత, పంచాయతీ కార్యదర్శి శ్వేతపద్మిని జెడ్పీమాజీ సభ్యులు వన్నప్ప, రాజయ్య, నాగేంద్రప్ప, హనుమంతరెడ్డి తదితరులు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించారు.

గుమ్మఘట్ట మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలతో సమావేశం నిర్వహించారు. నీటి ద్వారా వచ్చే డయేరియాను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు బాలాజీనాయక్, సీహెచ్ఓ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

వజ్రకరూరు: పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వైద్యులు సర్దార్‌వలి తెలిపారు. మండల కేంద్రంలో పారిశుధ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సర్పంచు మోనాలిసా, గ్రామ కార్యదర్శులు శ్రీధర్‌రావు, నాసర్‌బాషా, హెల్త్‌ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఈఓఆర్డీ సదాశివ, మలేరియా సబ్‌యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, సూపర్ వై జర్ నాగశంకర్, వార్డెన్లు శ్రీనివాసులు, సుగుణమ్మ పాల్గొన్నారు.

నాగిరెడ్డిపల్లిలో డ్రైడే ఫ్రైడే..

బ్రహ్మసముద్రం : మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే నిర్వహించారు. ఎంపీడీఓ దాసానాయక్, ఈఓఆర్డీ వెంకట్ నాయడు పాల్గొన్నారు. అనంతరం అధికారులు, గ్రామస్తులతో కలిసి పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తూ ర్యాలీ చేశారు. ఏపీఓ అవినాష్, సర్పంచ్ సందీప్, పంచాయతీ కార్యదర్శి మంజుల, ఉప సర్పంచ్ గోపాల్ పాల్గొన్నారు.

గజలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాయదుర్గంటౌన్: మల్లాపురం ఇందిరమ్మ కాలనీలో వెలసిన గజలక్ష్మి దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి అభిషేకాలు చేసి, భక్తులకు తీర్థప్రసాదాలు చేశారు. భక్తులు పాల్గొని పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. పట్టణంలోని దుగ్గిలమ్మ ఆలయం, దండుమారెమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



ప్రత్యేక పూజలందుకున్న గజలక్ష్మిదేవి

వన్‌టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోండి

కూడేరు: రైతులు వన్‌టైం సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కూడేరు స్టేట్ బ్యాంక్ మేనేజర్ సురేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 29న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో వన్‌టైం సెటిల్‌మెంట్ ద్వారా మాఫీ చేయనున్నట్లు తెలిపారు. 27లోపు మొండి బకాయి రైతులు బ్యాంక్‌కు వచ్చి సంప్రదిస్తే వన్‌టైం సెటిల్‌మెంట్ వివరాలను ఇస్తామన్నారు. సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్ గోపి కృష్ణ పాల్గొన్నారు.

కెనరా బ్యాంకు మేనేజర్‌గా బాలాజీ

వజ్రకరూరు: మండలంలోని కొనకొండ్ల కెనరా బ్యాంకు మేనేజర్‌గా బి.బాలాజీ నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్‌నాయక్ నెల్లూరు జిల్లాకు బదిలీ అయ్యారు. తెలంగాణ రాష్ట్రం హన్మకొండలో పనిచేస్తున్న బాలాజీ కొనకొండ్లకు బదిలీపై వచ్చారు. శుక్రవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఖాతాదారులు, రైతులు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. బ్యాంకు పరిధిలోని రైతులు సకాలంలో రుణాలను రెన్యూవల్ చేసుకోవాలన్నారు.

పూర్వ విద్యార్థుల దాతృత్వం

బెళుగుప్ప:మండల పరిధిలోని గంగవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1999-2000 వార్షిక విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు రూ.12వేల విలువ జేసే పరికరాలు అందించారు. శక్రవారం పాఠశాలలో హెచ్ఎం రాజశేఖర్‌రెడ్డికి గోడ గడియారం, వైర్‌లెస్ డిజిటల్ మైకు, స్పీకర్లు అందించారు. పూర్వ విద్యార్థులు ఎర్రిస్వామి, శ్రీనివాసులు, భూపతి నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని వర్లి గ్రామంలో నారాయణనాయక్ చెందిన రెండు గడ్డి వాములకు గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం నిప్పు పెట్టారు. దీంతో రూ. 60 వేలు నష్టపోయినట్లు బాధిత రైతు తెలిపాడు.